# కర్నూలు | నంద్యాల వార్త

27 జనవరి , 2024 శనివారం పేజీలు 4


## భారత దేశ ఔన్నత్యాన్ని చాటుదాం..

**కర్నూలు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** సమాజంలో అందరితో సమానంగా ఉన్న తంగా జీవించే హక్కులను కల్పించిన రాజ్యాంగాన్ని గౌంళీవిస్తు భారతదేశ ఔన్నత్యాన్ని చాటాలని భారతీయ జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. శుక్రవారం కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని స్టాంటన్‌పురంలో, జిల్లా బిజెపి కార్యాలయం దగ్గర 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణతంత్ర జెండాను అవిష్కరణ చేశారు. ఈసందర్భంగా నగరూరు మాటా ్లడుతూ ఏదేశంలో లేనివిధంగా ప్రజలందరికి సమాన హక్కులను కల్పించి భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా రూపొందిం చారని తెలిపారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంపై ప్రజలుచూపిన ధృడమైన విశ్వాసం, అపార ప్రేమతో నాయకుడిగా సుస్థిరపరిచిందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమని ఓడించేందుకు ఏర్పడ్డ విపక్ష కూటమి ఇండియాకు షాక్ తగినట్లు అయిందని పశ్చిమ బెంగాళ్ ముఖ్యమంత్రి మమతా బేనర్జీ, ఆమ్ అద్మీపార్టీ పంజాబ్ ముఖ్యమంత్రి భగవత్‌మాన్ కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ప్రకటించడంపై విపక్ష కూటమి ఇండియా అయోమయంలో పడిందని నగరూరు పేర్కొన్నారు. ఇండియా కూటమిది స్పష్టమైన ఏజెండా లేదని సార్వత్రిక ఎన్నికలకు ముందే రాజకీయ పెళ్లికి ముందే విడాకులు ఇచ్చినట్లు అయిందన్నారు. ఈకార్య క్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ నాయుడు, లక్ష్మణ్‌నాయుడు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గుండ్ల రామాంజనేయులు, కోశాధికారి లోకేశ్వరయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాంయాదవ్, భగవత్ బెస్తా, ఈరన్న, మహిళా కార్యదర్శి రజిత, మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు ఎంపీ అభ్యర్థిగా.. బివై రామయ్య..!

- : అధికారికంగా ప్రకటించనున్న వైయస్సార్సీపి
- : ఎంపీ సీటును మంత్రి గుమ్మనూరు తిరస్కరించడంతో మేయరుకు అవకాశం
- : ఎంపీగా విజయం తథ్యం అంటున్న పార్టీ శ్రేణులు

**కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య వైఎస్సార్సీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. ఆ మేరకు వైఎస్ఆర్సిపి అధిష్టానం ఎంపీ క్యాండెట్‌గా నిర్ణయించింది. ఆయనకు ఎంపీ సీటు ఇచ్చారని తెలియగానే కర్నూలు జిల్లాలోని వైయస్సార్సీపి శ్రేణులు హర్షం వెలిబుచ్చాయి. అదే క్రమంలో బీసీ సామాజిక వర్గాల నేతలు సంబరాలు చేసుకున్నారు. మేయర్‌గా ఆయన చేసిన ప్రజాసేవ ఆయనను ఎంపీగా గెలిపిస్తుందని ఆయన అభిమానులు చెబుతున్నారు. మొత్తానికి వైఎస్ఆర్సిపి పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి రామయ్య కర్నూలు ఎంపీగా గెలుపు సాధిస్తారని స్థానికులు అంటున్నారు.**

2లో



**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** వైయస్సార్సీపి కర్నూలు పార్లమెంట్ స్థానానికి సంబంధించి ఈ మధ్యకాలంలో పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కర్నూలు సిట్టింగ్ ఎంపీగా డాక్టర్ సంజీవ్ కుమార్ ఉన్నారు. ఆయన వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఎంపీగా గెలుపొందారు. అయితే మొట్ట మొదటిసారి రాజకీయ ప్రవేశం, ఎంపీగా గెలవ డంతో ఆయన ప్రజలతో పెద్దగా కలవలేక పోయారని విమర్శ ఉంది. అదే క్రమంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా...

# పరువు తీసిన.. పౌరసరఫరాలు..!

- : రిపబ్లిక్ డే వేడుకల్లో సివిల్ సప్లై శకటంపై చతుర్లు
- : 10 మూరలు పూలు.. పది బెలూన్లతో శకటం
- : సాధారణ ఎండియు వాహనానికి పూలు కడితే.. శకటం అయిపోతుందా..?



**కర్నూలు జిల్లా పౌరసరఫరాల విభాగం ప్రభుత్వ పనితీరును ప్రజల్లో చులకన చేసింది. వారికి ఉన్న నిర్లక్ష్యాన్ని ప్రజల ముందు నిస్సిగ్గుగా ప్రదర్శించిందన్న విమర్శలు మూట పెట్టుకుంది. ఇప్పటికే రేషన్ షాపులలో జరిగే పొరపాట్లపై ప్రజల్లో ఉన్న సంతృప్తి రిపబ్లిక్ డే వేడుకలో బహిరంగమైంది.**

**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** రిపబ్లిక్ డే వేడుకలలో ఆయా ప్రభుత్వ విభాగాల పనితీరు, అభివృద్ధి ప్రజలకు అర్థమయ్యే విధంగా శకటాలను తయారు చేసి ప్రదర్శిస్తారు. ఒక్కో విభాగం వారి అభివృద్ధిని.. ప్రజలకు చేస్తున్న సేవను కళ్ళకు కట్టే విధంగా ఫ్లెక్సీలు, ఫోటోలు, విభిన్న వేషధారణలో కళాకారులను శకటాలపై ఉంచి ప్రదర్శిస్తారు. అదంతా ఆయా విభాగం సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేయడం మాత్రమే. శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర వేడుకలలో 11 ప్రభుత్వ విభాగాలు వారి ప్రగతిని శకటాల రూపంలో ప్రదర్శించారు. అందులో పౌరసరఫరాల విభాగం కూడా శకటాన్ని పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ సాక్షిగా, ప్రజల ముందు ప్రదర్శించింది. అక్కడికి గ్యాలరీలలో ఉన్న ప్రజలు ఇదిఎండియు వాహనం కదా... ఇది కూడా ఒక శకటమేనా..? అని కామెంట్ చేశారు. సాధారణ ఎండియు వాహనానికి పది మూరలు పూలు, పది బెలూన్లు, రెండు జాతీయ జెండాలు కట్టి పరేడ్ మైదానంలో ప్రదర్శించారు. మరి ఆ శాఖలో అభివృద్ధి లేదా..? అభివృద్ధి ఉన్నా ప్రజలకు తెలియజేయడం ఇష్టం లేదా..? అనే చర్చ బాగా జరిగింది. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ఆ విభాగం నుంచి కందిపప్పు, రాగులు లాంటి కొత్త సరుకులు అందిస్తోంది. అదే విధంగా పండుగలకు కానుకలు ఇస్తోంది, ఉచిత బియ్యం అందిస్తోంది. బియ్యంలో క్వాలిటీ పెంచింది, అన్నింటిని మించి ఎక్కడా కొరత లేకుండా కార్డుదారులందరికి సరుకులు అందిస్తోంది. కొత్త రేషన్ కార్డులిస్తున్నారు. ఇలాంటి విషయాలపై శకటం తయారుచేస్తే ఆ శాఖ పనితీరు బాగుందనిపించేది. ఏది ఏమైనా మిగిలిన ప్రభుత్వ విభాగాలు చాలా గొప్పగా చేసిన శకటాలపై చర్చ పక్కకు పోయి ఈ ఎండియు వాహనంపై విమర్శలే జోరు అందుకున్నాయి. కాగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని పౌరసరఫరాల విభాగం ఎంత చక్కగా చెబుతుంది అని అక్కడి ఇతర ప్రభుత్వ విభాగాల వారు బహిరంగంగా కామెంట్ చేశారు.

## వాల్మీకుల ఎస్‌టి రిజర్వేషన్ అమలు చేయాలి

– తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని, జనవరి 26, ప్రభాతవార్త**

వాల్మీకుల చిరకాల కోరిక అయిన వాల్మీకుల ఎస్‌టి రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి మాజీ ఇంచార్ జ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం వాల్మీకి బోయల ఆత్మగౌరవ రిలేనిరాహార దీక్షకు గుడిసె కృష్ణమ్మ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట తప్పం మడమ తిప్పం అన్నటువంటి వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ వాల్మీకి జాతి ఎస్‌టి విషయంలో మాట తప్పి మడమ తిప్పారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాల కాలం అవుతున్నా ఇప్పటికీ వాల్మీకి జాతిలో అత్యధికంగా బడుగు, బలహీన వర్గాల వారు ఉండడం శోచనీయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకులను ఎస్‌టిలుగా చేరుస్తామన్న సిఎం జగన్ ఆ హామీ ఏమైందన్నారు. వాల్మీకులను ఓటర్లుగా మాత్రమే పరిగణించబడి ఓట్లు వేయించుకున్న తర్వాత రాజకీయ పార్టీలు మర్చిపోవడం సర్వసాధారణమైందన్నారు. అలాగే ఆలూరులో వాల్మీకి బోయల ఆత్మగౌరవ రిలే నిరాహార దీక్షలో కూర్చున్న అర్జున్‌కి ఆమె తన సంపూర్ణ మద్దతు తెలియజేసింది. అలాగే అన్నమయ్య జిల్లా నుంచి వచ్చిన గోవిందయ్య వాళ్ల టీంకు, తనతో పాటు వచ్చిన సిపిఐ రాజు, వాల్మీకి సాయిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థిగా.. బుట్టా రేణుక..!

- బుట్టా రేణుకకు జగన్ బంపర్ ఆఫర్
- బుట్టా రేణుకను గెలిపించుకుంటామన్న ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి
- ప్రతిపక్ష నాయకుల్లో మొదలైన టెన్షన్

వార్త చెప్పిందే..నిజమైయింది..!



**ఎమ్మిగనూరు క్రైం జనవరి 26 ప్రభాతవార్త:** –బుట్టా రేణుకకు జగన్ బంపర్ ఆఫర్..! వైకాపాలో రాజకీయ ప్రస్థానవన మొదలు పెట్టిన బుట్టా రేణుకా తరువాత టిడిపిలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రశ్నర్థకం చేసుకుంది. గత ఎన్నికల ముందు తిరిగి వైకాపాలో చేరినప్పటికి కూడ అప్పటికే ఆలస్యం అయిపోయింది. ఏ మాత్రం రాజకీయ అనుభవం లేకపోయినప్పటికి కూడ 2014 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా....

**"2024 సార్వత్రిక శాసన సభ ఎన్నికల పర్వంలో పోటీ పడటానికి ఎమ్మిగనూరులో ప్రదాన పార్టీలకు చెందిన నాయకులు ఏవరికి వారే రాజకీయ ఎత్తుగడులు వేశారు. అటు ప్రతిపక్షం..ఇటు అధికార పక్షం పోటీకి సై అంటే సై అంటున్నారు. ఈక్రమంలో అధికార వైసిపి చేనేత పురి అయిన ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పంతంతో ఓ నేతన్నకు ప్రధాన్యమిచ్చింది. తనకు సీటు లేదని తెలిసిన ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తన అనుచరుడికి టికెట్ ఇప్పించుకుని తన పంతం నెగ్గించుకున్నారు. మరోవైపు తనకే సీటు వస్తుందని మాజీ ఎంపి బుట్టా ఆశలపై అధిష్టానం నీళ్లు చల్లింది. ముఖ్యంగా అభ్యర్థుల మార్పుతో వైసిపి శ్రేణుల్లో అలజడి సృష్టిస్తున్నారు. వయోభారం నెపంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కాకుండా ఇతరులకు సీటు కేటాయించే పనిలో ఉండగా, సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి మాత్రం తన అనుచరుడికే సీటు ఇవ్వాలని పట్టుబడి మరీ పంతం నెగ్గించుకున్నారు. అయితే చివరికి జగన్ మాత్రం బుట్టా రేణుకకు ఎమ్మిగనూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తీరు ప్రతి పక్షపార్టీల్లో గుబులు మొదలైందని చెప్పవచ్చు. అయితే వార్త దినపత్రికలో ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి కుర్చీ చివరికి బుట్టాకే ఫిక్స్అని అనాడు రాసిన కథనం..నేడు నిజమైయింది."**

2లో

## నారాయణ పాఠశాలలో

# గణతంత్ర దినోత్సవ సంబరాలు



**కర్నూలు విద్య, జనవరి 26, ప్రభాతవార్త ః**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ అహ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్కూల్ ఏజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు నిర్వహించిన వేడుకలో ప్రిన్సిపాల్ జెండాను అవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనవరి 26 నుంచి రాజ్యాగం అమలులోకి వచ్చినందున ప్రతి ఏడాది అదేతేదిన రిపబ్లిక్ డే జరుపుకుంటామని గుర్తుచేశారు. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే అమోదించినప్పటికి అమలుచేసిన తేది ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశ్యంతో జనవరి 26న రాజ్యాగం అమలుచేసే రోజుగా ఎంచుకున్నారు. వేడుకల్లో భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, మహాత్మగాంధీ, డా.బిఆర్ అంబేద్కర్, ఝాన్సీలక్ష్మీబాయ్, వల్లభాయ్ పటేల్ వేషధారణలు అందరిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మీ, ఎడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా.. గణతంత్ర దినోత్సవం..!

- : జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన
- : ఆకట్టుకున్న శకటాలు
- : అభివృద్ధిని ప్రతిబింబిస్తూ స్టాల్స్ ఏర్పాటు
- : స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు సన్మానం
- : ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు
- : విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు











**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘణంగా జరిగాయి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.. శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం ఎస్పీ జి.కృష్ణ కాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఏ ఆర్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హోమ్ గార్డ్స్, ఫైర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలపై కలెక్టర్ గారు ప్రజలకు సందేశాన్ని చదివి వినిపించారు.. అనంతరం సమర యోధుల వారసులను కలెక్టర్, ఎస్పీ సన్మానం చేశారు. అదే విధంగా పోలీస్ పెరేడ్ మైదా నంలో వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ వీక్షించారు. అనం తరం వివిధ శాఖల అభివృద్ధిని ప్రతిబిం బిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ చూశారు.. అనం తరం ప్రభుత్వానికి మెరుగైన సేవలదించిన అధికారులు, సిబ్బందికి

• వివరాలు 2లో

# గ్రామ పంచాయతీ కార్యాలయంలో.. జాతీయ జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే

**బనగానపల్లె, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంద ర్భంగా జాతీయ జెండాను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు భారతదేశ సార్వభౌమాధికారమని వారు త్యాగం చేసిన ఫలితంగానే నేడు మనం ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని చెప్పారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1950 సంవత్సరం వరకు మనకు రాజ్యాంగం లేదని, 19500 జనవరి 26వ తేదిన మనకు రాజ్యాంగం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేయడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి భారతదేశ స్వాతంత్ర్యం రాజ్యాంగం కొరకు కృషిచేసిన మహనీ యులను మనం గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర ్పంచ్ ఈసారి ఎల్లమ్మ, గ్రామ పంచా యతీ కారాల్యయ నిర్వాహణాధికారి ఖలీల్, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, ఈసారి ఎల్లయ్య, 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్, హసన్, కూరగాయల రహిమాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే బనగా నపల్లె పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జడ్జి కిషోర్‌కు మార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. గణతంత్ర దినోత్సవం సందర్భ ంగా బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రామిరెడ్డి పోలీస్ సిబ్బందిచే గౌరవవందనం స్వీకరిం చారు. బనగానపల్లెలోని తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ఎంఈవో కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పశువైద్యశాలతోపాటు మండలంలో, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, అధికార కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు.



## ఈప్రభుత్వంలో ఇండస్ట్రీయల్ జోన్‌లో.. ఒక్క కంపెనీ రాలేదు : టీజీ భరత్

**కర్నూలు న్యూసిటీ, జనవరి 26, ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ఇండస్ట్రీయల్ జోన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క కంపెనీ కూడ రాలేదని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్యాఇన్‌లో 46,47 వార్డులకు చెందిన యువత టీజీ భరత్ జనసేన నేత ఆర్షద్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ టిడిపి, జనసేన ప్రభుత ్వంలోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఇండస్ట్రీయల్ జోన్ ఏర్పాటు చేశారన్నారు. తాను పెట్టిన జాబ్ మేళా దా ్వరా 300 మంది వరకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. అధికారంలో వుంటే వంద కంపెనీలతో జాబ్‌మేళా పెట్టి వేలాది మందికి ఉదో ్యగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. యువకులంతా ఈ విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్ రహిమాన్, సాగర్, చిన్న, శివ, చంద్రశేఖర్, రంగా, నరేంద్రలు ఉన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, దేవా, సురేంద్ర, రాజ్‌కుమార్, పరశురాం, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# కొలిచే వారికి కొంగు బంగారం..!

- నేడే శ్రీనీలకంఠేశ్వరుని మహా.. రథోత్సవం
- నాలుగు దశాబ్ధాలుగా.. సాగుతున్న రథోత్సవం
- లక్షల్లో హాజరు కానున్న భక్తులు



**ఎమ్మిగనూరు క్రైం జనవరి 26 ప్రభాతవార్త:** కొలిచే వారికి కొంగు బంగారం. కోరిన కోరిక తీర్చుతూ.. కులమతా లకు అతీతంగా పూజ లందుకుంటున్న ప్రజల ఆరాధ్యదైవం శ్రీనీల కంఠేశ్వరుని మహర థోత్సవం నేడు కన్నుల పండువగా జరుగనుంది. రథోత్సవానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల భక్తులే కాక ఆంధ్ర, తెలంగాణ, మహరాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుండి లక్షలాధి భక్తులు తరలివస్తారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర ఇక్కడ నెలరోజుల పాటు జరుగుతుండటం విశేషం. పట్టణంలో జరుపుకునే అత్యంత ప్రీతికరమైన ఉత్సవమే నీలకంఠేశ్వరుని రథోత్సవం.

**– శ్రీనీలంకంఠేశ్వరుని చరిత్ర..**

సుమారు నాలుగు దశాబ్దాల నుండి శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం జరుగుతున్నట్లు పెద్దలు పేర్కొంటున్నారు. ఓరోజు చేనేత కుటుంబానికి చెందిన ఓ మహిళ సేద్యం చేస్తున్నప్పుడు నాగలికి స్వామి వారి ఓ వస్తువు తగిలింది. దీనిని బయటకు తీసి చూడగా స్వామి వారి విగ్రహం బయటపడింది. ఈ విగ్రహన్ని ప్రతిష్టించి నీలకంఠేశ్వరునిగా నామకరణం చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు చరి త్ర చెబుతుంది. అలాగే అప్పట్లోనే కాశీ నుంచి శివలింగాన్ని తెచ్చి ప్రతిష్టించినట్లు మరో కథ ప్రచారంలో ఉంది. నాటి నుండి భక్తులు ఇలవేల్పుగా శ్రీనీలకంఠుడు పూజలందుకుంటున్నారు.

**– 55 అడుగుల రథం..**

శ్రీనీలకంఠేశ్వరుని ఉత్సవాల సంధర్బంగా దశాబ్దకాలంగా ఇక్కడ రథోత్సవం నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. అప్పట్లో ఈ ప్రాంతంలో పర్యటించిన వనపర్తి రాజులు (సంస్థానాధీశులు) ప్రత్యేంగా నల్లమొద్దును తెప్పించి దాదాపు 55 అడుగుల రథాన్ని తయారుచేయించారు. ఈ రథానికి ఉన్న రథ చక్రాలే 10 అడుగులు ఎత్తు ఉండటం విశేషం. రథానికి నాలుగు వైపులా పురాణగాథలను ప్రతిబింబించేలా శిల్పులు చెక్కిన



దేవతా రూపాలు దర్శనమిస్తాయి. ఏన్నో ఏళ్ల కింద తయారుచేసిన ఈ రథం నేటికి చెక్కు చెదరకపోవడం విశేషం.

–రైతుల సందడి..

జాతరలో రైతలకు ఉత్సాహ పరిచేందుకు రాష్ట్ర స్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుండి పలువురు తమ ఎద్దులను తీసుకువచ్చి బలప్రదర్శన పోటీల్లో పాల్గొంటారు. అంతేగాక సుమారు 20రోజుల పాటు ఎద్దుల అమ్మకాలు ఇక్కడ జోరుగా జరుగుతాయి. అలాగే రైతులకు అవసరమైన ఎద్దులబండ్లు, నాగళ్లు వంటి పనిముట్లు అమ్మకాలు జరుగుతాయి.

# ఘణంగా.. గణతంత్ర దినోత్సవం..!

(మొదటి పేజీ తరువాయి ) :
ప్రశంసా పత్రాలను అందచేశారు. తదనంతరం వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు కలెక్టర్ అభివాదం చేశారు...వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, అదనపు ఎస్పీ నాగరాజు, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిఆర్ఓ మధుసూదన రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలు, విద్యార్థులు, ప్రజలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..

**ఆకట్టుకున్న శకటాలు**

పరేడ్‌లో 11 ప్రభుత్వ విభాగాలు శకటాలను ప్రదర్శిం చాయి. 1 పోలీస్ శాఖ 2 డ్వామా 3 డి ఆర్ డి ఏ 4 గృహ నిర్మాణ శాఖ5 వ్యవసాయ శాఖ 6 వైద్య మరియు ఆరోగ్య శాఖ 7 సర్వ శిక్ష అభియాన్ మరియు విద్యాశాఖ, 8 ఫారెస్ట్ డిపార్ట్మెంట్ 9 అగ్నిమాపక శాఖ 10 పౌర సరఫరాల శాఖ 11భారత ఎన్నికల సంఘం శకటాలను ప్రదర్శించాయి. , సమగ్రశిక్ష అభియాన్ మరియు విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, గృహ నిర్మాణ శాఖ శకటానికి రెండవ బహుమతి, వైద్య మరియు ఆరోగ్య శాఖ శకటానికి మూడవ బహుమతి ని అందించారు.

**అభివృద్ధిని ప్రతిబింబిస్తూ స్టాల్స్ ఏర్పాటు**

రిపబ్లిక్ డే వేడుకలలో పలు ప్రభుత్వ విభాగాలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. 1.సమాచార పౌర సంబంధాల శాఖ 2. వైద్య మరియు ఆరోగ్య శాఖ 3. సమగ్ర శిక్షా మరియు పాఠశాల విద్యా శాఖ 4. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ- మెప్మా 5. జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ 6. పౌర సరఫరాల శాఖ 7. పశుసంవర్ధక శాఖ 8. వ్యవసాయ శాఖ 9. చేనేత మరియు జౌళి శాఖ 10. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 11. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం 12. గిరిజన సంక్షేమ శాఖ 13. జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం 14. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన 15.విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు మరియు వృయోవృద్ధుల సంక్షేమ శాఖ 16. ఉద్యాన శాఖ 17. సూక్ష్మ నీటి సాగు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల చివర్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్, అడిషనల్ ఎస్పీ, తదితరులు స్టాల్స్ సందర్శించారు. మొదటి బహుమతి వ్యవసాయ శాఖ, రెండవ బహుమతి సూక్ష్మ నీటి సాగు, మూడవ బహుమతి జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ (ఐసిడిఎస్) స్టాల్స్ కైవసం చేసుకున్నాయి..

**స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు సన్మానం**

75వ భారత గణంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేయడంతో పాటు వారి త్యాగాలను తలుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. జెండా వందనం అనంతరం స్వతంత్రంలో పాలు పంచుకున్న సమరయోధుల వారసులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సన్మానం చేశారు. స్వాతంత్ర కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ దుశాలువ మరియు పూలమాలతో సన్మానించారు.

## కర్నూలు ఎంపీ అభ్యర్థిగా.. బివై రామయ్య..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పోటీ చేసిన గెలవలేదని ఆ పార్టీ సర్వేలు స్పష్టం చేశాయి. దీంతో వైఎస్ఆర్సిపి అధిష్టానం ఆయనను పక్కన పెట్టింది. ఆ మేరకు సంజీవ్ కుమార్ కూడా పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థిగా మరొకరిని ఎంపిక చేయాల్సిన అవసరం వచ్చింది. వైసీపీ మంత్రి గుమ్మనూరు జయరాంను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. వాస్తవానికి మంత్రి గుమ్మనూరు పట్ల పార్టీలో ఇప్పటికే వ్యతిరేకత ఉంది. ఆయన సిట్టింగ్ స్థానమైన ఆలూరు ఎమ్మెల్యే స్థానాన్ని నిరాకరించారు. ఆయన వ్యతిరేక వర్గంలో ఉన్న విరూపాక్షిని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా అంటే... దాదాపుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో గుమ్మనూరు అసంతృప్తికి లోనయ్యారు. ఎంపీగా పోటీ చేసే ఉద్దేశం అసలు లేదని తేల్చి చెప్పారు. చివరకు చర్చలలో తన కుమారునికి ఆలూరు ఎంపీ సీటు ఇస్తే తాను ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధమేనని పార్టీ పెద్దలకు చెప్పినట్లు సమాచారం. అందుకు పార్టీ నుంచి వ్యతిరేకత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి గుమ్మనూరు ఎంపీ స్థానానికి పోటీ చేయడానికి స్పష్టమైనది. దీంతో ఎంపీ స్థానానికి సరైన క్యాండిడేట్ ఎవరు అన్న కోణంలో పార్టీ చర్చించి కర్నూలు నగర మేయర్ బీవై రామయ్యను కర్నూలు ఎంపీ అభ్యర్థిగా నిర్ణయించింది. ఇప్పటికే ఆయన ఆ పార్టీలో జిల్లా అధ్యక్షులుగా ఉంటూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో పార్టీ కాడర్‌తో సంబంధాలు కలిగి ఉన్నారు. అంతేకాక బీసీ సామాజిక వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నారు. దీంతో ఆయన కర్నూలు ఎంపీగా గెలవడం తథ్యమని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ప్రత్యర్థి పార్టీ అయినా తెలుగుదేశం నుండి ఎంపీ అభ్యర్థిగా ఎవరు బరిలోకి దిగుతారు అనే విషయం కూడా ఆయనకు అనుకూలించాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా బీవై రామయ్యకు వ్యక్తిగతంగా ఉన్న గుర్తింపుతో పాటు పార్టీ ఇమేజ్ కలిసి కలిస్తే ఆయన కర్నూలు ఎంపీగా గెలవడం జరుగుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థిగా బుట్టా రేణుక..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విజయం సాధించిందంటే కేవలం పార్టీ అధినేత పై ఉన్న అభిమానం వల్లే అన్న విషయం అందరికి తెలిసిన విషయమే. పిలిచి మరి టికెట్ ఇస్తే బుట్టా రేణుక వైకాపాను కాదని టిడిపి లో చేరి తన గోతిని తానే తవ్వుకున్నారు. టిడిపిలోకి వెళ్లిన తరువాత గాని టిడిపి బాగోతం బయటపడలేదని తెలిసిపోయినట్లు సమాచారం. 2014లో ఎంపిగా గెలిచిన ఆమె 2019లో టిక్కెట్ లేకుండా చేశారు. దీంతో 2019 ఎన్నికల సమయంలో తిరిగి సొంత గూటికి చేరింది. అప్పటికే అభ్యర్థులను ప్రకటించడంతో బుట్టా రేణుకకు జగన్ టిక్కెట్ ఇవ్వలేక పోయారు. అయినప్పటికి కూడ ఆ ఎన్నికల్లో బుట్టా రేణుక వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు.అయితే రాబోయే 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజక వర్గం టిక్కెట్ ఎర్రకోట కుటుంబానికా..? లేక బుట్టా రేణుకకా..? అనే చర్చ జోరుగా సాగింది. 2019 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం వచ్చిన బుట్టా రేణుకను నీ ప్రచారం అవసరం లేదు, నాపై ఉన్న అభిమానంతోనే ప్రజలు గెలిపిస్తారని పార్టీ అధినేతతో మాట్లాడి బుట్టా రేణుకను ప్రచారానికి ఎమ్మిగనూరుకు రానివ్వకుండా అడ్డుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరి ఏకంగా వైసిపి అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుకను ప్రకటిచడంతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఏలా సహకరిస్తాడని వైకాపా నాయకులు, కార్యకర్తలు చర్చలకు తావులేకుండా ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి బుట్టా రేణుకను దగ్గరుండి గెలిపించుకుంటామని జగన్‌కు హామీ ఇచ్చిన తీరు చూస్తే ప్రతి పక్ష నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయమని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ముక్కు మోహంలేని మనిషిని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి అధిష్టానం ప్రకటించడంతో ప్రతిపక్ష నాయకులు మా గెలుపు తథ్యం అని గొప్పలు చెప్పుకునేవారు. అయితే ప్రస్తుతం బుట్టా రేణుక ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థిగా ప్రకటించడంతో రాజకీయ నాయకుల్లో టెన్షన్ మొదలైయిందనే చెప్పవచ్చు. అయితే బుట్టా రేణుకకు మాత్రం జగన్ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లే అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

- వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా

**కొలిమిగుండ్ల, జనవరి26, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కొలిమిగుండ్ల మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధోనిఆల్ప్రెడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసులు జెండావందనం సమరి ్పంచారు. కొలిమిగుండ్ల ఎస్సీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.సుంకన్న ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు నిర ్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సాయికృష్ణ, ఎంపిపి కృష్ణవేణిలు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయజెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. కొలిమిగుండ్ల మండలం చింతలాయిపల్లె గ్రామంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్రోద్యమ నేతలకు నివాళులరి ్పంచారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గోనెగండ్ల జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ టి.నసురుద్దీన్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఇవోపీఆర్‌డీ నాగేష్, ఏపీవో మహమ్మద్‌భాషా, ఇసి ఉస్మాన్‌భాషా, వైకాపా మండల యుత్ అధ్యక్షుడు టి.బందెనవాజ్, పంచాయితీ కార్యాలయం దగ్గర సర్పంచ్ పి.హైమావతి, అడ్వకేట్స్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, తహశీల్దార్ కార్యాలయం దగ్గర తహశీల్దార్ వేణుగోపాల్, పోలీస్‌స్టేషన్ దగ్గర ఎస్ఐ తిమ్మారెడ్డి, ఎంఈవో కార్యాలయం దగ్గర ఎంఈవో రామాంజినేయులు, నీలకంఠ, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర డాక్టర్. రంగరవళి, గాజులదిన్నె ప్రాజెక్టు మోడల్ స్కూల్ దగ్గర షహీన పర్వీన్, అలాగే కేజీబీవీలో నందు ఎస్‌వో విద్యవతి, ఉన్నత పాఠశాల దగ్గర ప్రాధానోపాధ్యయులు, ఆయా పాఠశాలల దగ్గర ప్రధానోపాధ్యాయులు, శ్రీరామ పాఠశాలలో ప్రాధానోపాధ్యాయులు సుబ్రమణేశ్వరరావు, జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల సచివాలయలలో సచివాలయ ఉద్యోగులు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి

- ఎస్ఐ శివశంకర్ నాయక్

బేతంచెర్ల, జనవరి26, ప్రభాతవార్త: సమాజంలో సేవలు అందించేందుకు యువత నడుం బిగించాలని ఎస్ఐ శివశంకర్ నాయక్, డాక్టర్లు వంశీకృష్ణ, చరణ్‌రాజ్‌లు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాని ్న పురస్కరించుకుని దివ్యశ్రీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబులెన్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన విషయాల్లో యువత ముందుండి సేవలు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. మండలంలోని ప్రజల సౌకర్యార్థం దివ్యశ్రీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వారు జెండా ఊపి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆర్.అయ్యన్న, సభ్యులు మాదన్న, సురేష్, మహేష్, సుబ్బరాయుడు, సుధాకర్, రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత వార్షికోత్సవ వేడుకలు

**బేతంచెర్ల, జనవరి26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హెచ్ కొట్టాల్లో కొలువైన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయ ప్రథమ వార్షికోత్స వేడుకలను శుక్రవారం గ్రామస్థులు వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఏందూరి మురళీమోహన్ అనే భక్తుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేస్తాం

- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి

**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. శుక్రవారం మంగళగిరిలో తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు టిటి జనార్ధన్‌లను తెదేపా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం 75గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మల్లికార్జున చౌదరి పాల్గొన్నారు. తదనంతరం ఆలూరు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుతో ఆయన చర్చించారు.

## రామాపురంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**అవుకు, జనవరి 26, ప్రభాతవార్తః** అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో శు క్రవారం ఘనంగా 75వ గణతంత్ర దినోత ్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర ్భంగా రామాపురం సర్పంచ్ బందెల సువార్తమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో బందెల సువార్తమ్మ, వైసీపీ నాయకులు బందెల రాము, పంచాయితీ సెక్రెటరీ సుధాకర్, చ క్రి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను సాధిద్దాం-తెదేపా

- వెల్దుర్తిలో జయహో బిసి కార్యక్రమం...

**వెల్దుర్తి, జనవరి26, ప్రభాతవార్త :** పూలే ఆశయాలను సాధిద్దాం అని తెదేపా రాష్ట్ర కమిటీ నాయకులు సత్రం రామక్రిష్ణుడు, నరసింహాయాదవ్‌లు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అధ్యక్షతన జయహో బిసి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముందుగా బలరాంగౌడ్ జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, బలరాంగౌడ్, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి గణతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీశ్రేణులతో కలిసి జాతీయజెండాను ఎగురవేశారు. రాష్ట్రకమిటీ నాయకులు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరచాలన్నారు. బిసిలంతా ఏకం కావాలని సూచించారు. జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు మాట్లాడుతూ నాడు డిప్యూటీ సిఎం హోదాలో కెఇ క్రిష్ణమూర్తి నాటి సిఎం చంద్రబాబునాయుడుతో కోట్లాది రుపాయల నిధులు విడుదల చేయించి చెరువులను నింపేందుకు పైపులైన్‌ను వేయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో చెరువులకు నీళ్ల ఇవ్వడం జరిగిందన్నారు. వెల్దుర్తి పట్టణంలోని షాదిఖాన తెదేపా హాయంలో నిధులు విడుదల చేసి నిర్మించడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని మిగిలిన చెరువులకు హంద్రీనీవా కాలువ నుంచి నీళ్ల మళ్లించి నింపుతామన్నారు. మైనారిటీలకై షాదిఖానకు అన్ని రకాల మౌలికవసతులు కల్పించి తాము ప్రారంభిస్తామన్నారు. బిసిలు బాగుపడింది తెదేపా హాయంలోనే అని గుర్తుచేశారు. ఈనెల 28న నిర్వహిస్తున్న పత్తికొండ సభకు చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్, నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, వీరభద్రుడు, సూదేపల్లి జయరాముడు, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, యల్.నగరం మహీధర్‌రెడ్డి, మెకానిక్ నారాయణగౌడ్, రామళ్లకోట రామక్రిష్ణ ఆచారి, రామచంద్రనాయుడు, పుల్లగుమ్మి యల్లమ్మ, ఎంపిటిసి లక్ష్మమ్మ, మద్దమ్మ, కలుగోట్ల రామక్రిష్ణ, శశి, సూదేపల్లి రామాంజనేయులు ,ఖాజామోహిద్దీన్, చిన్నగోపాల్‌గౌడ్, ఈ.యల్. తిరుమలేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, రత్నాపల్లిఆనంద్, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, సూరి, లక్ష్మన్న, మహేష్, క్రిష్ణాపురం హనుమన్న, ప్రసాద్, తిమ్మయ్యనాయుడు, అనసూర్యుడు, మల్లెపల్లి నాయుడు, మల్లికార్జున, ఇబ్రహీం, బషీర్, చందు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీభారతీవిద్యామందిరం వార్షికోత్సవ వేడుకలు

**ఆళ్లగడ్డ, జనవరి 26, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీభారతీ విద్యామందిరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల 49వ వార్షికోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల అధ్యక్షులు టిఎంసి వేణుగోపాల్ మాట్లాడుతూ శ్రీసరస్వతీ విద్యాపీఠం అనుబంధ సంస్థ అయిన శ్రీభారతీ విద్యామందిరం విద్యాసంస్థలు దశాబ్దాలుగా విద్యారంగ సేవలను అందించి ఎందరో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిదిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సదాచారం, సంస్కారం పాఠశాలలో లభిస్తుందన్నారు. నేటి కార్పొరేట్ విద్యా ్యసంస్థలు ధనార్జనేద్యేయంగా పనిచేస్తే తమ పాఠశాలలు మాత్రం అందుకు భిన్నంగా లాభాపేక్ష లేకుండా నామమాత్రపు ఫీజులతో విద్యను అందిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం రిటైర్డు జిల్లా జడ్జీ కాశీబట్ల శివప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాల మెలవింపు విద్యాపీఠంలోనే కనిపిసో ్తందని ప్రశంసించారు. అనంతరం పాఠశాలల్లో చదవుతూ చదరంగా పోటీల్లో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన ఇద్దరు చిన్నారులను టిఎంసి వేణుగోపాల్, రిటైర్డు జడ్జీ శివప్రసాద్ సత్కరించి అభినందనలు తెలిపారు. చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు, ప్రధానోపాధ్యాయురాఉ సావిత్రమ్మ, విభాగ ప్రముఖ్ వి సుధాకర్‌రావు, ప్రముఖ న్యాయవాదులు, నీలకంఠేశ్వరం, మధు, విన్నర్‌విల్ క్లబ్ మురికి గాయత్రిదేవి, బైసాని రవి, ప్రముఖ నా ్యయవాదులు తిరుపాల్‌రెడ్డి, శివప్రసాద్ ఆచార్య బృందం, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపిడివోకు ఉత్తమసేవా పురస్కారం

**బనగానపల్లె, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య ఉత్తమసేవా పురస్కారం అందుకున్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా శివరామయ్య అవార్డు అందుకున్నారు. గతంలో వీడీవోగా రెండుసార్లు, గ్రామ పంచాయతీ అధికారిగా ఒకసారి, ఈవోఆర్డీగా రెండుసార్లు ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఘనత శివరామయ్యకే దక్కింది. మూడవ సారి ఎంపిడివోగా ఉత్తమ సేవా పురస్కారాన్ని శివరామయ్య అందుకోవాడం జరిగింది. ఉత్తమ సేవా పురస్కారం పొందిన ఎంపిడివో శివరామయ్యను ఎంపిడివో కార్యాలయం సిబ్బంది, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో సిబ్బంది సహాయ సహకారాల వల్లే తాను మండలాన్ని అభివృద్ధి చేశానని ఎంపిడివో శివరామయ్య తెలియజేశారు.

## గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డికి ఉత్తమ అధికారిగా ఎంపిక

**గోనెగండ్ల జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఉత్తమ సేవలు నిర్వహించిన ఎస్ఐ తిమ్మారెడ్డికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. దీంతో పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు. అలాగే నాకు ఉత్తమ అధికారిగా ఎన్నిక చేసిన జిల్లా ఎస్పీ గారికి కృజ్ఞతాలు తెలిపారు. గోనెగండ్లలోని ఉత్తమ సేవలు నిర్వహించినందు జిల్లా ఎస్పీ చేత ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉత్తమ అధికారిగా ఎంపిక ఆయన ఎస్ఐ తిమ్మారెడ్డికి ఆయా శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## కపిలేశ్వరంలో వింత చోరి 49 పందులను మాయం

**కొత్తపల్లి, జనవరి26, ప్రభాతవార్త :** మండలం లోని కపిలేశ్వరంలో గ్రామంలో గురువారం అర్ధరాత్రి దుండగులు వింతచోరికి పాల్పడి 49 పందులను ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన పాముల నరసింహ సంగమేశ్వరం వెళ్లేదారిలో ఊరి చివర పందుల దొడ్డి ఏర్పాటు చేసి పందుల పెంపకం సాగించేవాడు గురువారం నరసింహ పందులను దొడ్డిలోకి తోలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం వచ్చి చూసే సారికి పందుల దొడ్డి తలుపులు తెరచి. పందులు ఎత్తుకెళ్లిన అనావాలు గమనించాడు. చుట్టు పక్క ప్రాంతాల్లో, గ్రామాల్లో వెతికిన ఆచూకి లభ్యం కాలేదు పందులును కృష్ణా నది పరివాహక ప్రాంతం నుంచి పగిద్యాల మండలంలోని ప్రాతకోట వెళ్లేదారి గుండా పందులను ఎత్తుకెళ్లింటారని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. సుమారు రూ.3 లక్షల విలువ చేసే పందులను ఎత్తుకెళ్లారని బాదితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషలో ఫిర్యాదు చేశాడు.

## టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కోర్టు విధులు బహిష్కరణ

**ఆత్మకూరు జనవరి26, ప్రభాతవార్త:** టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కోర్టు విధులు బహిష్కరణ చేస్తున్నట్లు బారో అసోసియేషన్ అధ్యక్షులు కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి గొడుగు రవికుమార్, సీనియర్ న్యాయవాది కంచర్ల గోవిందరెడ్డిలు అన్నారు. శుక్రవారం కోర్టు అవరణంలో న్యాయవాదుల జనరల్ బాడి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని పిబ్రవరి 8వతేది వరకు కోర్టు విధులు బహిష్కరించాలని తిర్మాణం చేసిన్నట్లు తెలిపారు. టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసేంత వరకు విధులకు హాజరుకామని న్యాయవాదులు తెలియజేశారు. ఈ సమావేశంలో న్యాయవాదులు పేరయ్య చౌదరి, వేముల వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, శాఖమూరి గిరిరాజు, నూర్‌అహ్మద్, అబ్దుల్ రబ్, మహెబుబ్‌బాష, హుసేన్, మియా అహ్మద్, సుదర్శన్, సిద్దిక్ అహ్మద్, లక్ష్మినారాయణ, జూనియర్ న్యాయవాదులు శివశంకర్, అంకిరాజు, బాస్కర్, చింతలయ ్య, బతుకులయ్య, తదితరులు పాల్గోన్నారు.

## పురస్కారం అందుకున్న డీఐపీఆర్ఓ కార్యాలయ ఉద్యోగి సందీప్‌కుమార్

**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డీఐపీఆర్ఓ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న పి.సందీప్‌కుమార్ ఉత్తమ సేవలు అందించినందుకుగాను ప్రతిభా పురస్కారం కింద జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి పురస్కారాలు ఉద్యోగులకు ఎంతో ప్రోత్సహాన్ని ఇస్తాయని ఆయన తెలిపారు.

## రెపరెపలాడిన మువ్వెన్నల జాతీయ జెండా

**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఆలూరు మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అల్లాబకాష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామాంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ గూండాల నాయక్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఓబులేష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అరుణదేవి, వార్డు సభ్యులు అనిల్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మోడల్ స్కూల్, ప్రగతి, అక్షరశ్రీ, లిటిల్ ఏంజిల్స్ స్కూళ్లలో ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్, మార్కెట్‌యార్డులో కార్యదర్శి సునీత, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు కోమలాదేవి, చిరంజీవిరెడ్డి, సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్లు మహమ్మద్ అలీ, సుజాత, సంపత్‌కుమార్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

## బేతంచెర్ల పోలీసులకు మూడు పతకాలు

**బేతంచెర్ల, జనవరి26, ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవాని ్న పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగుల సేవలను గుర్తించి అందించే పతకాల్లో బేతంచెర్ల పోలీసులకు మూడు పతకాలు దక్కాయి. ఇందులో భాగంగా శుక్రవారం నంద్యాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డిల చేతుల మీదుగా సీఐ ప్రియతమ్‌రెడ్డికి ప్రశంసాపత్రం, కానిస్టేబుల్ పి.సురేష్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఏఎస్ఐ కలీముల్లా బేగ్‌కు సేవా పతకాన్ని అందజేయడం జరిగింది. స్థానిక ఎస్ఐ శివశంకర్ నాయక్, సిబ్బంది తమ స్టేషన్‌కు పతకాలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా

- అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హొళగుంద, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంపిడిఓ, పంచాయతీ, తహశీల్దార్ కార్యాలయాల్లో ఎంపిపి నూర్జహాన్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఆర్ఐ దినోజ్‌కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, విద్యాకమిటీ చైర్మన్ జొండే సిద్దయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ శ్రీనివాసులు, సిద్దార్థ ఇం.మీ స్కూల్‌లో కరస్పాండెంట్ చిదానంద, ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి, ఎస్‌డిపిఐ కార్యాలయంలో అబ్దుల్ రహిమాన్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు దేశభక్తితో ప్రజాసేవకై అంకితభావంతో పనిచేయాలన్నారు. రాజ్యాంగకర్తలను స్మరించుకుని వారి బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేద్దామన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించిన మహానీయులను స్వరాజ్యయజ్ఞంలో సమిదలైనగొప్ప వ్యక్తులను స్మరించుకుంటామన్నారు. దేశానికి 1947ఆగస్టు 15న స్వాతంత్ర్యం, జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. దేశంలో అందరు కలిసికట్టుగా జీవించాలన్నారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మగాంధీ, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలవాది రంగమ్మ, ఎంపిపి నూర్జహాన్, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఎంపిపి తనయుడు ఈసా, సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే వందవాగిలి గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ భర్త శేషన్న జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, ఎంపిపి తనయుడు ఈసా, విఆర్ఓలు, సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ రవీంద్ర, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- దేశభక్తిని చాటుకున్న పౌరులు

**తుగ్గలి, జనవరి 26, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జున జాతీయ జెండాని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ,తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ రవి, ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ సావిత్రి, ఎంపిపి ఆదెమ్మ, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, జొన్నగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేంద్ర, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘు, సర్పంచ్ ఓబులేషు, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, జొన్నగిరిలో ఉప్పర్లపల్లి సహకార సంఘం కార్యాలయం నందు సింగిల్‌విండో అధ్యక్షురాలు విజయమ్మ, సిఈఓ గిడ్డయ్యలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గాంధీజీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తో పాటు మరింతమంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు వేర్వేరుగా మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన దేశానికి సొంత రాజ్యాంగం లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి అంబేద్కర్ అధ్యక్షతన సాయిదా కమిటీని ఏర్పాటు చేశారని రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2సంవత్సరాల11నెలల18రోజుల సమయం పట్టిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగొల్లి రాయన్నను ప్రతి పౌరుడు గుర్తుపెట్టుకోవాలి

**హొళగుంద, జనవరి 26, ప్రభాతవార్త :** సంగొల్లి రాయన్నను ప్రతిఒక్క దేశ పౌరుడు గుర్తుపెట్టుకోవాలని సంగొల్లి రాయన్న సేన ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మంజునాథ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హొళగుందలోని శ్రీ బీరలింగేశ్వర ఆలయంలో సంగొల్లి రాయన్న 193వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం బ్రిటీష్ వారితో చేసిన యుద్ధంలో సంగొల్లి రాయన్న మొట్టమొదటి స్వాతంత్ర్య వీరుడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరు మీద స్కూళ్లు, కాలేజీలు నిర్మించాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న భవనాలు, కార్యాలయాలకు కూడా సంగొల్లి రాయన్న అని పేరు పెట్టాలన్నారు. పిల్లలు చదువుకున్న పుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను ముద్రించాలని డిమాండ్ చేశారు. ప్రతిఒక్కరు సంగొల్లి రాయన్న అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ సంఘం నాయకులు, మండల కార్యవర్గ సభ్యుడు నరగల్ల, మంజు, బీరప్ప, మల్లయ్య, పంపాపతి, భువప్ప, గాదిలింగ, రవిచంద్ర, సిద్దప్ప, హనుమంతు, ఈరన్న, నేరగల్లప్ప, సంగొల్లి రాయన్న అభిమానులు పాల్గొన్నారు.

## ఈఈ సురేష్‌బాబుకు ఉత్తమ అధికార అవార్డు

**అవుకు, జనవరి 26, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత ్సవం సందర్భంగా ఉత్తమ అధికారుల జాబితాలో ఏడాది అవకు పట్టణంలోని ఎస్ఆర్‌బిసిలో పనిచేస్తున్న ఈఈ సురేష్‌బాబు ఎంపికయ్యారు. ఈయనకు 75వ గణతంత్ర వేడుకల సందర ్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈయన ఉత్తమ అధికారిగా ఎంపికవడం పట్ల ఎస్ఆర్‌బిసి సిబ్బంది ప్రజాప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉద్యోగులకు అవార్డు, ప్రశంస పత్రాలు

- ప్రజలకు సేవచేయడం భాగ్యం

**నంద్యాల విద్య, జనవరి 26, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 381 మంది ఉద్యోగులకు 75వ గణతంత్ర దినోత ్సవం సందర ్భంగా అవార్డులను, ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అందజేశారు. ఈసందర ్భంగా ఆయన ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ప్రజలకు సేవచేయడం భాగ్యంగా భావించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి ఉద్యోగి వారి నుంచి పనులు మాత్రమే చేయమని అడుగుతారని ప్రజలకు అందుబాటులో ఉండి వారికి విశిష్ట సేవలు అందించడంలో వున్నర సంతృప్తి మరి ఏదానిలో లేదని పేర్కొన్నారు. తన ఉద్యోగం చేసే కాలమంతా కూడ ప్రజలకు మంచిచేయాలన్న తపనతో ఉద్యోగం చేయాలని సూచించారు. ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టరుతో పాటు ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్యలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి

**ఆత్మకూరు జనవరి26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని వెంకటాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 75వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు 60దేశాలు తిరిగి భారత రాజ్యాంగంను రచించడం జరిగిందన్నారు. బాలికలు అన్ని రంగాలో రాణించాలని, విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. భారత పౌరులుగా ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజా స్వామ్య పరిరక్షణకే ద్యేయంగా నడుచుకోవాలని, మహనీయుల జీవిత చరిత్రలను చదివి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, విద్యాకమిటి చైర్మన్ శివరామిరెడ్డి, ఉపాధ్యాయులు జవహర్‌నాయక్, గాలిబ్ అహ్మద్, దాదా పీరా, వలిబాష, దాసు, శోభన్‌బాబు నాయక్, ప్రదీప్, రాజానాయక్, పద్మావతి, మంజువాణి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మిడుతూరు, జనవరి26, ప్రభాతవార్త:**



మిడుతూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో 75వ గనతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. సహకార సొసైటీలో సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, తహసీల్దార కార్యాలయంలో డీటీ షానవాజ్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ జగన్‌మోహన్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ నాగేశాచలరెడ్డి, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సలీంలతో పాటు పలువురు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిలల్ఇండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం మనకు స్వాతంత్ర్యం దక్కిందన్నారు. ఆ త్యాగధనుల అడుగుజాడల్లో మనమంతా నడవాలని, అప్పుడే వారు స్వాతంత్ర్యంకోసం పోరాడిన వారు ఆశించిన మంచి పలితాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, తమ్మిదల చిన్నపుల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధీర్‌లతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తన ఓటమిని ముందే ఊహించిన సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి



**నందికొట్కూరు,జనవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వస్తున్న ప్రజా తిరుబాటును చూచి తనకు ఓటమి తప్పదని ముందే ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఊహించాడని వైకాపా పతనం తప్పదని నంద్యాల పార్లమెంట్ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో జరిగిన విలేకర్ల సమా వేశంలో మాండ్ర మాట్లాడుతు ఇటీవలే జరిగిన ఓ సమావేశంలో ప్రజలు తరిమి కొడతారనే భయంతో తప్పుకుంటానంటూ సి.యం.కథలు చెబుతున్నాడని, 2021లో నంద్యాలలో నా వెంట్రుకను కూడా పీకలేరని మాట్లాడిన జగన్ 2022లో నన్నే నమ్మండి అని తన అస్తవ్యస్థమైన దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను చూచి హ్యాపిగా దిగి పపోతాననే స్థాయికి దిగజారిపోయాడని ఆయన విమర్శించారు. టిడిపి హాయాంలో 3వ స్థానంలో ఉన్న విద్యా వ్యవస్థను నాశనం చేసి 19వ స్థానంలోకి దిగజార్చి విద్యా వ్యవస్థ గురించి ఇండియా టుడే ఛానల్‌లో దిక్కుమాలిన మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అప్పు పుట్టకుంటే రాష్ట్రంలో ఉద్యోగస్తులకు నెల జీతాలు ఇవ్వలేని స్థితికి దిగజార్చి ఐదేళ్ళుగా ప్రజల్ని ప్రజా వనరులని దాదాపు 4లక్షల కోట్లు జగన్ దోచుకున్నాడని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులకు దిగి పారిపోయేలా చేసారని, ఒక్క చాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌ను సాగనంపేందుకు సిద్దమయ్యారని ఆయన తెలిపారు. టిడిపి నాయకులు వీరం ప్రసాద్‌రెడ్డి,పలుచాని మహేశ్వర్‌రెడ్డి, జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణలో వైసీపీ ప్రభుత్వం విఫలం



**కర్నూలు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** నగరంలో అధికంగా ఉన్న దోమల నివారణలో వైసీపీ ప్రభుత్వం విఫలమయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లోని బిజెపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ నగరంలో ఏ వీధిలో చూసినా దోమలు కుప్పలు తిప్పలుగా దోమలు ముసురుకోనున్నాయని వాటి కాటు వల్ల పిల్లలు, పెద్దలు విషజ్వరాల బారీన పడుతున్నారని వెంటనే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 27వ తేదిన మున్సిపల్ కార్యాలయం ఎదుట దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని చేస్తున్న బిజెపి ధర్నాకు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్, అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు, కోశాధికారి లోకేశ్వరయ్య, మండల అధ క్షులు రవికుమార్‌లు పాల్గొన్నారు.

## ఆదోని బైపాస్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**ఆదోనిలీగల్, జనవరి26, ప్రభాతవార్త;** ఆదోని బైపాస్ రోడ్డు పనులను శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే వై.సాయిప్ర సాద ఎడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్‌మధుసూదన్‌లు బూమిపూజ చేసి ప్రారంభించారు. ఆలూరు రోడ్డులోని వైఎస్సార్ కాలనీ సమీపాన నేషనల్ హైవే పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశలోఎమ్మెల్యే మాట్లాడారు. ఎంసీఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత యం.చంద్రశేఖర్‌రెడ్డికి ఈ పనులు అప్పగిం చడం జరిగిందన్నారు. రైతులు తమ భూముల కొనుగోలు చేసిన వారు వెంటనే తమ బ్యాంకు అకౌంట్ ఖాతాలను అధికారులకు అందిస్తే పది రోజుల్లో వారి కాతాల్లడబ్బులు చేరుతాయన్నారు. దాదాపు 7 కి.మీ. 3030 అడుగుల వరకు గానూ 97.99 కోట్లు మంజూరయ్యాయన్నారు. రద్దు పనులు భూముల రైతులకు గానూ మొత్తం రూ.241.99 కోట్లు ప్రభ్వుం విడుదల చేసిందన్నారు. ప్రజలు సహకరించాలని, చెప్పుడు మాటలు నమ్మకూడదన్నారు. ఆదోని ట్రాఫిక సమస్య త్వరలోనే తీరుతుందన్నారు. ఆలూరు రోడ్డు మీదుగా ఆస్పరి బైపాస్ భీమా డాబా వరకు కొనసాగు తుందన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, రెండు కల్వర్టులు, మేజర్ జంక్షన్‌లు రెండు, మైనర్ ఒకటి నిర్మిస్తామన్నారు. 167 నేషనల్ హైవేగా పేర్కొన్నారు. ఆదోని ప్రజల కల నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఆర్ఐ జయరామిరెడ్డి, కౌన్సిలర్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పులబాధ తాళలేక గుండెపోటుతో రైతుమృతి

:-రూ.20 లక్షలు రైతు అప్పులు

:-ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల విన్నపం

**రచ్చుమర్రి(మంత్రాలయం), జనవరి 26, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో అప్పులబాధ తాళలేక గుండెపోటుతో ఓరైతు మృత్యువాత పడ్డాడు.వివ రాల మేరకు గ్రామానికి చెందిన జంగం మర్రిస్వామి(58) తనకున్న రెండు ఎకరముల పొంలో పంటలు సాగుచేశాడు.అయితే గత కొన్ని సం. లుగా తీవ్ర వరా ్షభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు పండలేకపో యాయి.పంటలకు చేసిన అప్పులు ఎక్కువయ్యాయి.పొలాన్ని నమ్ముకొని సుమారు రూ.20 లక్షలు అప్పులు చేశాడు.పంటలు సరిగా పండక చేసిన అప్పులను ఎలాకట్టాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.ఈ మనోవేదనతోనే గురువారం రాత్రిరైతుకు గుండెపోటు వచ్చింది.కుటుంబ సభ్యులు గమనించి రైతును ఆదోని ఆసుపత్రికి తరలించారు.అయితే కోలేకోలేక రాత్రి ఆసుపత్రిలోనే మృతిచెందాడు.మృతునికి భార్య సుమంగళమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతిచెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఘనంగా 75వ భారత గణతంత్ర దినోత్సవ : జిల్లా కలెక్టరు



**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో పిఎస్‌సి అండ్ కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత ్సవ వేడుకలు అత్యంత వేడుకగా, కన్నులపండుగగా జరిగాయి. ఈవేడుకల్లో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జలాని సామూన్ జాతీయ పతకాన్ని అవిష్కరించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. ఈవేడుకల్లో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీతా అమృతరాజు, బెస్తసంక్షేమ సంఘ డైరెక్టరు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టరు పి రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎఎస్ ్ర వెంకటరాముడు, డిఆర్వో పుల్లయ్య, పట్టణానికి చెందిన ప్రముఖులు వివిధశాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు, ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి పెరేడ్ మైదానాన్ని పరిశీలించి సాయుద దళాల వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్ ్చఫాస్ట్ నిర్వహించాయి. ఈసందర ్భంగా జిల్లాలో అమలుచేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టరు సందేశమిస్తు ఇస్తు మనింట్లో పిల్లలను, మన పాఠశాలలో ఉన్న పిల్లలను కనుక దేశభక్తులుగా మార్చగలిగితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని దేశానికి వెన్నుముకగా ఉన్న రైతన్నల సంక్షేమం కోసం వైయస్ఆర్ రైతు భరోసా పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వైయస్ఆర్ ఫించన్ల ద్వారా ప్రతినెల 1వ తేదిన పింఛన్లను చెల్లించడం జరుగుతుందన్నారు. అన్నిరకాల పెన్షన్ దారులకు నెలకు రూ.3 వేల చొప్పున ఈజనవరి మాసం నుండి అందజేయడం జరిగింది. జగనన్నతోడు పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 89,159 మందికి రూ.150 కోట్లు ఆర్థికసాయం అందజేయడం జరిగిందన్నారు. ఈరుణంపై వడ్డీని కూడ ప్రభుత్వం లబ్దిదారునికి పూర్తిగా తిరిగి చెల్లిస్తుంది. వైయస్ఆర్ చేయూత దా ్వరా ఏటా రూ.18750ల చొప్పున నాలుగు సంవత ్సరాల్లో రూ.75 వేలు ఆర్థికసాయం అందించి జీవనోపాధి మార్గాలు కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో "నవరత్నాలు-నవశకం" కార్యక్రమం అమలులో భాగంగా పేదవాడి చదువుకు అయ్యేఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందన్నారు. 2019 నుండి ఇప్పటి వరకు జగనన్న విద్యాదీవెన కింద జిల్లాలో 2,36,795 మంది విద్యార్థులకు రూ.157 కోట్లు, వసతిదీవెన కింద 77,938 మంది విద్యార్థులకు రూ.44.17 కోట్లను విద్యారుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. నవరత్నాల్లో పేదలందరికి ఇళ్లు అనే పథకం ద్వారా జిల్లాలో 321 జగనన్న లేఅవుట్‌లలో 46,922 గృహాలను మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు 45,905 గృహాల నిర్మాణా పనులు చేపట్టి 24,508 గృహాలు పూర్తిచేశామన్నారు. పంచాయితీరాజ్ శాఖ ద్వారా రూ.166 కోట్ల అంచనాతో చేపట్టిన 415 గ్రామ సచివాలయ భవనాల్లో 292 భవనాలు రూ.86 కోట్ల అంచనాతో చేపట్టిన 394 రైతు భరోసా కేంద్రాల్లో 222 ఆర్‌బికేలు, రూ.48 కోట్ల అంచనాతో చేపట్టిన 272 వైయస్ఆర్ విలేజ్ క్లినిక్‌లలో 116 పూర్తి అయ్యాయన్నారు. ఆర్అండ్‌బి శాఖ జిల్లాలో రూ.913 కోట్లతో 800 కిలోమీటర్ల 150 రహదారుల నిరా ్మణాల పూర్తిచేశామన్నారు. అవుకు సొరంగం-2 ఫాల్టుజోన్ పనులు పూర్తిచేసి 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. రూ.1758 కోట్లతో గాలేరు నగరి సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుండి 35 వేల క్యూసెక్కులకు పెంచేందుకు చేపడుతున్న పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించే జగనన్న ఆరోగ్యసురక్ష పథకం కింద మొదటి విడతలో 439 వైద్యశిబిరాలు నిర్వహించి 2,37,000 వైద్యపరీక్షలు నిర్వహించి 3544మందిని మెరుగైన వైద్యం కోసం రెఫరల్ ఆసుపత్రులకు పంపామన్నారు. నంద్యాల పట్టణ ప్రజలను ఆహ్లాదపరిచేందుకు చిన్నచెరువు వద్ద పార్కును అభివృద్ధి చేశామన్నారు. ప్యాపిలి మండలంలోని వాల్మీకి గుహలు, బేతంచెర్ల మండలంలోని బిల్ల సొరంగం గుహలను రూ.6 కోట్లతో అభివృద్ధి చేశామనా ్నరు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్స హించెందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని శాసన సభ్యులు సచివాలయాల వారిగా ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యలపై దృష్టిసారించి వాటి పరిష్కారం కోసం రూ.20 లక్షల నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు కలెక్టరు ప్రశంస పత్రాలను అందజేశారు. అంతకు ముందు, దిశ, డిఆర్‌డిఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్, వ్యవసాయం, స్త్రీ సంక్షేమశాఖ, గ్రామీణ నీటిసరఫరా, పర్యాటకశాఖ, వైద్య ఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మసేద్యం, సివిల్ సప్లయి, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించి అహుతులను ఆకట్టుకున్నాయి. ఆత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన పాఠశాల

## జయహో బిసి కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు బిసి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.ఈ మేరకు మాజీ ఎమ్మెలే ్యకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బిసిలకు బిసిల రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.ఈ వైకాపా నాయకుల చేతిలో బిసిలు హత్యలకు గురవుతున్నారని ఆరోపించారు.కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె గ్రామానికి చెందిన వడ్డె సుబ్బారావు అనే వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అతి కిరాతకంగా హత్య చేశారని మాజీ ఎమ్మెల్యే బీసీ ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన ఉమ్మడి దస్తగిరి,ఉమ్మడి గు ర్రమ్మల పై వైకాపా నాయకులు దాడిచేసి తిరిగి వారి మీదనే అక్రమ కేసులు పెట్టడంతో,అలాగే స్థానిక ఎస్ఐ వైకాపా తొత్తుగా మారి ఉమ్మడి గుర్రమ్మను అసభ్యపదజాలంతో దూషించి అవమానించడంతో దానిని భరించలేని ఉమ్మడి దస్తగిరి,ఉమ్మడి గుర్రమ్మలు పోలీస్‌స్టేషన్‌లోనే క్రిమిసంహారక మందు సేవించడంతో ఉమ్మడి దస్తగిరి అక్కడిక్కడే మృతి చెందారని ఆయన ఆరోపించారు.ఇంతేకాకుండా బనగానపల్లె నియోజకవర్గంలో బిసిల మీద దాడులు పెరిగిపోయాయని మాజీ ఎమ్మెల్యే బీసీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన బోయన గుర్రప్ప,బోయన ప్రభాకర్,పసుపల శ్రీనివాసులు,పసుపల వేణు,గద్దె మధుశేఖర్,పోతుగంటి నరసింహులు,చిన్న హుస్సేన్,బోయిన కృష్ణుడు,బనగానపల్లె మండలం పెద్దరాజుపాలెం గ్రామానికి చెందిన చెన్నబోయిన సుబ్బరాయుడు,చెన్నబోయిన మద్దిలేటిస్వామి,చెన్నబోయిన మౌలాలి,చెన్నబోయిన పుల్లమ్మ,చిన్నరాజుపాలెంకు చెందిన పోతుగంటి గోవిందు,నీరుకట్టి రామాంజనేయులు,పోతుగంటి కృష్ణ వంటి బిసిల పై అక్రమ కేసులు పెట్టి చిత్రవధకు గురిచేస్తున్న రాక్షస ప్రభుత్వం ఈ సైకో జగన్ ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే బీసీ తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ నాలుగున్నరేళ్ల సైకో పాలనలో 75మంది బిసి నేతలు హత్యలకు గురవడమే కాకుండా 5వేల మంది బిసిల పై దాడులు జరిగాయని ఇది బిసిల ప్రభుత్వమా,బిసిల హంతక ప్రభుత్వమా అంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఇక నా బిసి నా బిసి అంటూ పదే పదే మొసలికన్నీరు కార్చే జగన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లల్లో దాదాపు రూ.76వేల కోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని ఆదరణ లాంటి 30కి పైగా బిసి సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు.బిసి రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగ పదవులు దూరం చేశారన్నారు.రాష్ట్రంలో 14లక్షల ఎకరాల అసైన్డ్‌భూములు ఈ వైకాపా ప్రభుత్వంలో ఆక్రమణకు గురికావడం జరిగిందన్నారు.అందులో అత్యధిక భాగం బిసిలవేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.70వేలకు పైగా బిసి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేద,13బిసి భవనాలు,1187 బిసి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేశారని ధ్వజమెత్తారు.బిసిలకు రాజకీయ చైతన్యం కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దే అయితే ఎన్నో సంక్షేమ పథకాలతో నారా చంద్రబాబు నాయుడు బిసిలకు వెన్నుదన్నుగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే బీసీ తెలియజేశారు.అదే విధంగా బిసిలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే కాకుండా సంక్షేమ పథకాలకు అదనంగా సబ్‌ప్లాన్ ద్వారా రూ.36475కోట్లు,4.20లక్షల మందికి ఆదరణ పరికరాలు,బిసి కార్పొరేషన్ల ద్వారా రూ.3700కోట్లు ఖర్చు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడిదని తెలియజేశారు.ఈ సైకో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసి కార్పొరేషన్లు నిర్వీర ్యం చేసిన ఘనత ఈ అసమర్ధ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికే దక్కుతుందని విమర్శించారు.ఈ ప్రభుత్వం తక్షణమే బిసిల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.తేదేపా అధికారంలోకి రాగానే బిసిల భద్రత కోసం రక్షణ చట్టం తీసుకువస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల తేదేపా బిసి నాయకులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,గ్రామాలలోని బిసి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పోలీసు సబ్‌డివిజన్‌కు ప్రతిభ పురస్కారాలు



**ఆత్మకూరు జనవరి26, ప్రభాతవార్త:** పోలీసుశాఖలో సబ్ డివిజన్ పరిధిలో ఆసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి శాంతి భద్రతాలకు విఘాతం కలిగించే నేరచరిత్ర ఉన్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి నాటుసారా, గంజాయి, దొంగతనాలు, రేషన్ మాఫియా మరెన్నో ఆసాంఘిక కార్యకాలపాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై ఉక్కుపాదం మోపి నేరం జరిగిన మరుక్షణమే పోలీసుశాఖలో మేము ఉన్నామంటూ ప్రజలకు భరోసా కలి ్పంచి ఫ్రేండ్లి పోలీసుల అంటూ పోలీసుశాఖలోనే తమదైన రితిలో విధులు నిర్వహిస్తున్న ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావుకు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణ్‌కు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి చేతుల మీదుగా ప్రతిభ పురష్కారం శుక్రవారం అందుకున్నారు. పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలో ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డివిజన్ పోలీసు అధికారి శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణ్‌లు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పోలీసుశాఖ ప్రజలకు సేవలు చేసేందుకే అధికారులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఒక వైపు శాంతి భద్రతాలు మరోవైపు ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే నేరఘూలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు జరుగుతున్న నేరాలను రికవరి రూపంలో ప్రజలకు తక్షణమే తమ కర్తవ్యంను నేరవేర్చుకుంటున్నారు. ఈ ప్రతిభ పురష్కారం రావడంతో జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల, జనవరి26, ప్రభాతవార్త:** భారత 75వ ఘణ తంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో నిర్వహించుకోవడం జరిగింది. స్థానిక పోలీస్‌స్టేషన్ నందు సీఐ ప్రియతమ్‌రెడ్డి,తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి,నగర పంచాయతీ నందు చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డిల తోపాటు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోను,కళాశాల్లోను నిర్వాహకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.భారత రాజ్యాంగం అమలైన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని వక్తలు అన్నారు.పాణ్యం సిమెంట్ కళాశాలలో కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి(సురేంద్ర నాథ్‌రెడ్డి)ని కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ,అధ్యాపకులు రాజు తదితరులు సన్మానిం చారు.అలాగే మండలంలోని పంచాయతీ కార్యాలయాల నందు సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.పలు పాఠశాలల్లో చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నా యి.ఆయా కార్యక్రమాల్లో అధికారులు,పాఠశాలల నిర్వాహకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్రదినోత్సవం అంటే గర్వపడే రోజు

-బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు



**నంద్యాల విద్య, జనవరి 26, ప్రభాతవార్త:** దేశానికి రాజ్యాంగాన్ని అమలు చేసిన దినాన్ని గణతంత్ర దినోత ్సవంగా జరుపుకుంటారని దేశంలో పేదలకు బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో అభివృద్ధి సాధ్యమని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ డా.అభిరుచి మధు పేర్కొన్నారు. గణతంత్ర దినోత ్సవ కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ కార్యాలయంలోను పలు పాఠశాలల్లో జెండావిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం నుండి మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు రాజ్యాంగ బద్ధంగా పూర్తిస్థాయి భారతప్రభుత్వం ఏర్పడిన రోజునే గణతంత్ర దినోత ్సవంగా పేర్కొన్నారన్నారు. పాఠశాలల్లో గణతంత్ర దినోత ్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కశెట్టి కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నరసింహాగౌడ్, ఉపేంద్ర, లక్ష్మిరెడ్డి, స్వాతీ, పద్మా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో..తెదేపా విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు..!

– మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలూరులోని తెదేపా కార్యాలయంలో తెదేపా ఇంచార్ ్జ కోట్ల సుజాతమ్మ ఆద్వర్యంలో రఘునాథ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి జగన్ నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. హంగు,ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటిస్తున్నారన్నారు. ఈ నెల 28న పత్తికొండలో నిర్వహిస్తున్న రా..కదలిరా..బహిరంగ సభకు తాలుకలోని తెదేపా నాయకులు,జనసేన నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు అర్ధగేరి రఘుప్రసాద్‌రెడ్డి,నరసప్ప,కిషోర్,గూళ్యం రామాంజి తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పంట రుణాలు రద్దుచేయాలి

- మద్దతు ధరల చట్టం తీసుకురావాలి



**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పట్టణంలో రైతు సంఘం సిఐటియు, వ్యవసాయ కార్మికసంఘం, కౌలు రైతు సంఘం ఐక్యవేదిక అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తు స్థానిక నూనెపల్లె ఓవర్‌బ్రిడ్జి నుండి పద్మావతీమీదుగా మున్సిపల్ ఆఫీసు వరుకు ట్రాక్టర్ అండ్ బైక్ ర్యాలీ నిర్వహించడం జిరిగింది. ర్యాలీ అనంతరం మున్సిపల్ ఆఫీసు ముందు జరిగిన సభ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసభను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్‌కుమార్, రాయలసీమ సాగునీటి సమితి కన్వీనర్ బొజ్జా దశరథరామిరెడ్డి, సిఐటియు జల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, ప్రముఖ న్యాయవాది శంకరయ్యలు మాట్లాడుతూ కేంద్రంలో గత 10 సంవత ్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్‌లకు ఊడిగం చేస్తు దేశంలోనే అభివృద్ధికి ముఖ్యపాత్ర వహిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్వామినాదన్, సిఫారసు అమలు చేయకుండా రైతులక గిట్టుబాటు ధర, సబ్సిడిలు కల్పించకుండా పంట రుణాలు రద్దుచేయకుండా రైతుల ఆత్మహత్యల పెరుగుదలకు కారణమయింది. అలాగే కార్మికులకు నష్టం కలిగిస్తున్న 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. కనీస వేతనాలు అమలుచేయకుండా కార్మికుల కడుపుకొడుతుందన్నారు. ఉపాధి హామి చట్టానికి బడ్జెట్ తగ్గించి ఉపాధి కూలీలకు ఈచట్టాన్ని దూరం చేసే ప్రయత్నం చేస్ ్తంది. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిగా ఉన్న కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వకుండా రుణాలు మాఫీ చేయకుండా వారి ఆత్మహత్యలకు కారణమవుతుది. ఇలాంటి బడా కార్పొరేట్‌లకు ఊడిగం చేస్తున బిజెపి ప్రభుత్వాన్ని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధికారంలోకి రాకుండా పడగొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రుడు, నరసింహా, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మార్కు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్, బంగారం, రత్నమయ్య, నరసింహానాయక్, స్వాములు, సిఐటియు జిల్లా నాయకులు గౌస్, లక్ష్మణ్, బాలవెంకట్, వెంకటలింగం, రైతు సంఘం ప్రసాద్, టి వెంకటేశ్వర్‌రావు, సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## టిడిపి అంటేనే బిసిల పార్టీ

– టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం, జనవరి 26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అంటేనే బిసిల పార్టీఅని,బిసిలకు సముచితస్థానం,గౌరవం ఇచ్చింది కేవలం టిడిపి పార్టీ మాత్రమే అని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రాలయంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు స్థానిక సంస్థలలో 36 శాతం రిజర్వేషన్లు పె ంచి,బిసి సబ్‌ప్లాన్‌లో భాగంగా ఆదరణ పథకాన్ని ప్రవేశపెట్టి తద్వారా బిసిలకు రూ.40,803 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.ఇప్పటివరకు సుమారు 1.5 కోట్ల మంది బిసిలు సబ్‌ప్లాన్‌తో లబ్దిపొందారన్నారు.2014లో బిసిలకు బిసి ఫైనాన్స్ కార్పొరేషన్‌తో రూ.1336 కోట్లు కేటాయించిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో బిసిలకు 30 శాతం రిజర్వేషన్‌లను 24 శాతానికి తగ్గించినట్లు చెప్పారు.సబ్‌ప్లాన్ నిధులు,ఆదరణ పథకాలు రద్దుచేసి బిసిలను ఘోరంగా మోసం చేసిందన్నారు.ప్రసు ్తతం ఎన్నికలు ఎసమీపిస్తుండడంతో బిసిలపై అమితప్రేమ చూపిస్తున్నారన్నారు.కావున వైసిపి పార్టీ నాయకులు చెప్పే అబద్ధపు మాటలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,వ్యాసరాజస్వామి,గోపాల్‌స్వామి, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథరెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి,చావడి వెంకటేష్,విజ యరామిరెడ్డి,ఎల్లారెడ్డి,అశోక్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి,గోపాల్‌రెడ్డి,హనుమంతు,వ ట్టెప్ప నరసింహులు,యోబు,మాలపల్లి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో గాంధీ విగ్రహావిష్కరణ



**బనగానపల్లె, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీజీ కాంస్య విగ్రహాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలపాటు దేశాన్ని పరిపాలించిన ఆంగ్లేయుల చెర నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ నాయకత్వం గురించి వివరించారు.అలాంటి మహనీయుని కాంస్య విగ్రహాన్ని గణతంత్ర దినోత్సవం సందర్భంగా తమ చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాత చిత్తలూరు ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఆయనను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు.ఇందులో భాగంగానే ప్రతి రెండువేల కుటుంబాలకు ఒక గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.అలాంటి ముఖ్య మంత్రిని 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి,ఎస్ఐ రామిరెడ్డి,ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు ఎస్ఎస్ఎం రామసుబ్రహ్మణ్యం,డాక్టర్ రవికుమార్, గాధంశెట్టి వేణుగోపాల్,నూకల వెంకటసుబ్బయ్య,నూకల విజయుడు,నల్లగట్ల వెంకటేశ్వరు,గుండా బాలాజీ,గాధంశెట్టి రమణయ్య,గుండా రవికుమార్,జక్కా నాగరాజు,చక్రపాణి,టి.వి.గోపాల్,అబ్దుల్ ఫైజ్,యాగంటిదేవస్థానం ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,భానుముక్కల పరిపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,వార్డుమెంబర్ కె.సురేష్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,జిల్లెల్ల శివ రామిరెడ్డి,పైపుల రామచంద్రారెడ్డి,జిల్లెల్ల శంకర్‌రెడ్డి,సంఘం హోటల్ హైదర్,పోలూరు కృష్ణ,హసన్,గౌస్‌పీరా,చంద్రయ్య,సాయిరాం, హనుమా నయ్య, పవన్ కుమార్,చిరంజీవి,పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా ఘణతంత్ర



**కోడుమూరు, జనవరి 26 , ప్రభాతవార్త :** 75వ భారత గణతంత్ర వేడుకలు శుక్రవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి అజయ్ భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో సిఐ ముసురుద్ధీన్,ఎస్.ఐ ఎపి శ్రీనివాసులు, ఎంపిడివో కార్యాలయంలో సూపరెంటెండెంట్ క్రిష్ణారెడ్డి,తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ జయ్యన్న,ఇరిగేషన్ కార్యాలయంలో ఆర్.రామేశ్వరరెడ్డిలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అదే విధంగా కొండపేట యూపి స్కూల్‌లో హెడ్ మాస్టర్ డమాం అనసూయ, స్థానిక జూనియర్‌శాశాలల్లో ప్రిన్సిపాల్ పద్మావతి,కెవిఆర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ గోట్ల శేఖర్,కరస్పాండెంట్ ఎం.రవికాశన్న,శ్రీవెంకటేశ్వర హైస్కూల్ ప్రిన్సిపాల్ రవిప్రకాష్,అదే విధంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలలో కూడా మువెన్నల పతాకాలను ఎగురవేశారు.